## గౌరవ న్యాయమూర్తి శ్రీ.సి.ప్రవీణ్ కుమార్

## క్రిమినల్ రివిజన్ కేసు.సంఖ్య.1897/2016

**ఉత్తర్వు:**

ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి , మహబూబ్ నగర్ క్రిమినల్ అప్పీలు సంఖ్య .31/2016లో జారీ చేసిన ఉత్తర్వులో, జిల్లా కలెక్టర్ వారు , కేసు నెంబరు . సి.ఎస్.6/628/2015లో జారీ చేసిన ఉత్తర్వులను పాక్షికంగా ఆమోదించిరి . దాని వలన వ్యధ చెందిన కారణముచే ప్రస్తుత రివిజన్ పిటిషన్ దాఖలు చేసిరి.

2. ప్రాసిక్యూషన్ వారి కేసు ఈ విధముగా ఉంది . మెసెర్స్ సాయి రాఘవేంద్ర రైస్ ఇండస్ట్రీస్,కొల్కులపల్లి గ్రామం , మదగుల్ మండలము యొక్క ప్రొప్రైటర్ ధాన్యమును రహస్యముగా అమ్మే వ్యాపారము చేయుచూ , చాలా ఎక్కువ పరిమాణములో బియ్యమును మిల్లులో రాశులు పోసి , నల్ల బజారులో అమ్ముచున్నాడని ఖచ్చితమైన సమాచారము తెలిసినందున విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్స్ అధికారులు మధ్యవర్తుల సమక్షములో అట్టి ఆవరణపై 23-07-2015న సోదా చేసిరి. వారి యొక్క గుర్తింపు మరియు వారి రాకకు గల కారణమును తెలిపిన తరువాత , సహాయ సరఫరా అధికారి, మహబూబ్ నగర్ డివిజన్, అక్కడ ఉన్న వ్యక్తిని రికార్డులు చూపమని అడిగెను. వారి తనిఖీలో 5040:00 క్వింటాళ్ళ వరి ధాన్యము రికార్డులో చూపిన దాని కన్నా ఎక్కువగా ఉండుట కనుగొనిరి.ప్రత్యక్షముగా సరిచూచినపుడు ధాన్యము , బియ్యము తప్ప నూకలు రికార్డులో వ్రాసిన

దానితో సరిపోయినవి. పుస్తకములో చూపిన ధాన్యము నిలవకు , నేలపై నున్న ధాన్యము నిలవకు తేడా ఎందుకు వచ్చినదని ప్రశ్నించినప్పుడు మేనేజింగ్ పార్ట్నర్ , ముందు రెండు రోజులు అనగా తేది .21-07-2015 మరియు తేది .22-07-2015 నాడు జరిగిన వ్యాపార లావాదేవీలు రిజిస్టర్లో వ్రాయడానికి గుమాస్తా అందుబాటులో లేనందున అవి నమోదు కాలేదని చెప్పెను.అతడిచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదని రూ.2,46,97,400/- విలువ గల ధాన్యము, బియ్యము, నూకల నిలువలను అధికారులు స్వాధీన పర్చుకొనిరి.పూర్తి విచారణ జరిపిన తర్వాత, పిటిషనర్ చెప్పినది వినిన తరువాత జిల్లా కలెక్టరు గారు తేది.30-01-2016నాడు పిటిషనర్ యొక్క పరిశ్రమ నుండి స్వాధీన పర్చుకొన్న నిలవల నుండి 15% మాత్రమే జప్తు చేయమని ఉత్తర్వు లిచ్చిరి .ఆ ఉత్తర్వుల వలన బాధ పడినందున మహబూబ్ నగర్ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి , కోర్టులో క్రిమినల్ అప్పీల్ నెంబరు.31/2016ను దాఖలు చేయగా , తేది.24-06-2016 నాడు అట్టి అప్పీలును పాక్షికంగా ఆమోదిస్తూ స్వాధీనము చేసికొన్న నిలువ రాశి నుండి 15% జప్తు చేయుటకు బదులు తేడా వచ్చిన రాశి యొక్క విలువ నుండి 15% జప్తు చేయాలని ఉత్తర్వుల నిచ్చిరి . ఫలితముగా రూ.10,58,400 అనగా తేడా వచ్చిన పట్టుబడిన రాశి యొక్క మొత్తము విలువను ప్రభుత్వమునకు అప్పీలుదారు చెల్లించాలని ఉత్తర్వుల నోసిగిరి.అట్టి ఉత్తర్వులను సవాల్ చేస్తూ ప్రస్తుత రివిజన్ దాఖలు చేసిరి.

3. బియ్యము మరియు ధాన్యము యొక్క స్వాధీనము కొరకు రెండు కోర్టుల వారు ఉత్తర్వుల , నిచ్చుట తప్పనియు ఎందుకంటే అట్టి వస్తువులు (పదార్ధములు) ఇకపై నియంత్రించవల్సినవి కావని

పిటిషనర్ తరుపు న్యాయవాది ముఖ్యముగా వాదించెను .ప్రభుత్వము వారిచ్చిన సర్క్యులర్లు గూర్చి కూడా న్యాయవాది తెలిపెను. ఈ కోర్టు వారు డబ్ల్యు పి .సంఖ్య. 40390/ 2015లో ఇచ్చిన తీర్పును ఉటంకించెను. అట్టి దానిని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వ్యతిరేకించెను.

4. రికార్డును పరిశీలిస్తే తేది .15-02-2002నాడు వినియోగదారుల వ్యవహారాలు , ఆహార మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సర్క్యులర్ జారీ చేసిరి . ఈ ఉత్తర్వులు అమలు జరుపుట ద్వారా, ఏ వ్యాపారి అయినా , గోధుమలు, ధాన్యము/బియ్యము, ముతక ధాన్యము పంచదార , వంటనూనె విత్తనములు మరియు వంట నూనెలు ఎంత పరిమాణములోనైనను స్వేచ్చగా వస్తువులు కొనుట, నిల్వ చేయుట , అమ్ముట, రవాణా చేయుట , పంపిణీ, ఇచ్చి చేయుట ,సేకరించుట లేక వినియోగించుకొనుటకు నిత్యావసర వస్తువుల చట్టము 1955 ప్రకారం జారీ చేసిన ఏ ఉత్తర్వు క్రింద అనుమతి లేదా లైసెన్స్ అవసరం లేదు ..తదుపరి తేదీ.21-11-2014 నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాలు (సిఎస్ఐ) విభాగం తేది.21-11-2014 నాడు పప్పులు , వంట నూనెలు , వంట నూనె విత్తనములు , ధాన్యము మరియు బియ్యము యొక్క చెల్లదగు కాలమును ఇంకను ఒక సంవత్సర కాలమునకు పొడిగించుచూ తేదీ 20-11-2013 నాటి మరియు 27-12-2013 నాటి జి.ఓ.ఎంఎస్.నెం.33 మరియు జి.ఓ.ఎంఎస్.నెం.34 లలో జారీ అయిన ఉత్తర్వులను సవరించుచూ తేదీ.21-11-2014 నాటి జి.ఓ.ఎంఎస్.నెంబరు.20 జారీ చేసినది . దాని తర్వాత తేది .11-02-2015 నాడు తెలంగాణ ప్రభుత్వం సి .సి.ఎస్. రెఫరెన్స్

నెం.పి.1(3) 490/2014 ను జారీ చేసి భారత ప్రభుత్వము జారీ చేసిన సర్క్యులర్స్ గూర్చియు మరియు భారత ప్రభుత్వము వారు బియ్యము , ధాన్యము మరియు అటువంటి పదార్ధముల యొక్క నిలువల నియ ంత్రణ గూర్చి వ్యతిరేకత చూపలేదనియు , తేది. 30-11-2014 తర్వాత బియ్యము , ధ్యానము యొక్క నిలవలపై నియంత్రణ లేదని కలెక్టర్లకు సమాచారము నిచ్చిరి.తేది. 09-04-2015 నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచ్చిన సర్క్యులర్ కూడా అటువంటిదే . దాని ప్రకారము జి .ఓ.ఐ ఎస్.ఓ.నెం.3543(ఈ) తేది.29-11-2013న ఇచ్చినది అమలులో లేనందున ఎపి.యస్.సి.డి.(ఎల్.ఎస్.&అర్) ఉత్తర్వులు 2008లో ఇచ్చినవి కూడా తేది . 01-12-2014 నుండి ధాన్యము మరియు బియ్యమునకు వర్తించవు.

5. అట్టి సర్క్యులర్స్ మరియు జి .వో.ల ద్వారా నిలువ చేసే బియ్యము , మరియు ధాన్యము యొక్క పరిమాణమును గూర్చి ఎటువంటి పరిమితి లేదని స్పష్టమగు చున్నది .నిలువ చేయబడిన బియ్యము ప్రజా పంపిణీ వ్యవస్థకు ఉద్దేశించినదని ప్రాసిక్యూషన్ వారు కేసులో ఎక్కడా పేర్కొనలేదని గమనించాలి.వివాదస్పద ఉత్తర్వులలో కూడా పట్టుబడిని బియ్యము పి .డి.ఎస్ బియ్యము మని ఎక్కడా సూచించలేదు.కమిషనర్ పౌర సరఫరా, తెలంగాణ రాష్ట్రము, తేది.11-02-2015 నాడు జారీ చేసిన కార్య వ్యవహారములు, సి.సి.ఎస్. రెపరెన్స్ సంఖ్య.పి.1(3)/490/2014 దృష్ట్యా, నిలువ చేయబడు బియ్యము మరియు ధాన్యముల పరిమాణము పై ఎలాంటి పరిమితి లేదు .కాబట్టి నిలువ చేసిన

పరిమాణములో వచ్చిన తేడా యొక్క విలువలో 15% జప్తు చేయాలని జారీ చేసిన ఉత్తర్వులు తప్పుగా తోచుచున్నవి.

6. ఆ ప్రకారముగా క్రిమినల్ రివిజన్ కేసు ఆమోదించబడినది , జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ జిల్లా వారు కేసు నెం .సిఎస్.6/628/2015లో జారీ చేసిన ఉత్తర్వులను ఖరారు చేస్తూ ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి , తేది.24-06-2016 నాడు క్రిమినల్ అప్పీలు నెం .31/2016 నాడు జారీ చేసిన ఉత్తర్వులు కొట్టివేయబడెను .దీనికి సంబంధించిన మిగతా పిటిషన్లు ఈ పునర్విమర్శలో మిగిలి ఉంటే, అవి కూడా పరిష్కరించబడెను.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**న్యాయమూర్తి సి. ప్రవీణ్ కుమార్**

తేదీ: 14.09.2016